batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

24 ఆగస్టు 2026
సోమవారం




జలాశయాల నీటి విడుదల కోసం
ఎదురు చూపులు
ఉమ్మడి జిల్లాలో బ్యారేజిలపై
రైతుల ఆశలు

### కాలం ఎత్తిపోతుంది...

# సగం నిండిన ప్రాజెక్టులు

నిజామాబాద్, బతుకమ్మ : నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వానకాలం ఎత్తిపోతుంది. ఎల్ నీనో ప్రభావంతో ఇప్పటి వరకు గరిష్టంగా వర్షాలు కురిసింది లేదు. కురిసిన వానలు కనీసం నేలను తడిచి ముద్ద చేసింది లేదు. ఆగస్టు మాసంలో కురిసిన వానలు అత్తెసరు దాటలేదు. కానీ ఉమ్మడి జిల్లాను నమ్ముకుని సాగు మాత్రం గరిష్టంగా ఉంది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా మీదుగా గోదావరి, మంజిరా, హరిద్రా నదులు ప్రవహిస్తుండడంతో రైతులకు పంటలపై చాలా ఆశలు ఉన్నాయి. కష్టకాలంలో ఆదుకున్న నదులతో పాటు వర్షపాతం కూడా అందుకు కారణం. కానీ ఈయేడు వర్షాకాలంలో ఇప్పటి వరకు మోస్తారు వర్షాలు కురియకపోవడంతో రైతులు దిగాలు పడ్డారు. ప్రధానంగా గోదావరి నుంచి రావాల్సిన వరద అనుకున్నంతగా రాకపోవడం ప్రధాన కారణం. అంతేగాకుండా మంజిరా నుంచి వరద లేకపోవడం కూడా మరో కారణం. ప్రధానంగా ఉత్తర తెలంగాణ వరప్రదాయినిగా పేరు గాంచిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఆశించిన స్థాయిలో వరద రావడం లేదు.జూన్ 22న మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లను పూర్తి స్థాయిలో ఎత్తివేసిన గోదావరికి వరదలు రావడం లేదు.



02

తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను

## ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలి




లండన్, బతుకమ్మ: ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించుకున్న తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లోని తెలుగు ప్రవాసులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం లండన్‌లో తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై వారితో విస్తృతంగా చర్చించారు.తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వాములు కావాలని, తెలంగాణ రైజింగ్‌కు బలమైన మద్దతుదారులు, బ్రాండ్ అంబాసిడర్లుగా మారి ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

### సిర్నాపల్లి వాటర్ ఫాల్స్‌కు

# పోటెత్తిన జనం

ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామంలోని జానకి బాయ్ నిర్మించిన సిర్నాపల్లి వాటర్ ఫాల్స్ కు ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకులు పోటెత్తారు, శీలం జానకి బాయ్ నిర్మించినటువంటి చెరువు అలుగు ఎత్తు సుమారు 40 అడుగులు ఉండగా 40 అడుగుల పై నుండి వాటర్ పారుతుండడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఎటు చూసినా సందర్శకులతో సిర్నాపల్లి వాటర్ ఫాల్స్ కిక్కిరిసిపోయింది. దీంతో సిర్నాపల్లి వాటర్ ఫాల్స్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

02






02

## 44వ జాతీయ రహదారిపై కంటైనర్ బోల్తా

### నిలిచిపోయిన వాహన రాకపోకలు

ఇందల్వాయి ఆగస్టు 23 బతుకమ్మ :ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రాయన్ పల్లి అటవీ ప్రాంతం నుండి ఇందల్వాయి టోల్ ప్లాజా వద్దకు వాహన రాకపోకలు స్తంభించిపోయాయి, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, 44వ జాతీయ రహదారిపై మోసంబి లోడుతో వెళ్తున్న భారీ కంటైనర్ అదుపుతప్పి బోల్తాపడడంతో వాహన రాకపోకలు స్తంభించిపోయాయి, దీంతో టోల్ ప్లాజా సిబ్బందితోపాటు ఇందల్వాయి పోలీసులు సదాశివ నగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై బోల్తా పడిన భారీ కంటైనర్ను క్రేన్ సహాయంతో తొలగించారు, దీంతో ట్రాఫిక్ సమస్యను క్రమ బద్ధీకరించారు,

## కాలం ఎత్తిపోతుంది... సగం నిండిన ప్రాజెక్టులు

మహారాష్ట్రలో వానలు దంచికొట్టిన 28 బ్యారేజిలను దాటుకుని గోదావరి నిజామాబాద్ కు చేరడం లేదు. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులోని త్రివేణి సంగమంలోని గోదావరి, మంజీరా, హరిద్రా నదుల సంగమం ఇప్పుడు జలకళను సంతరించుకోలేదు. ప్రతియేటా ఎస్సారెస్పీ ఇది వరకే నిండి పొంగిపొర్లేది. ప్రతీసంవత్సరం 500 టీఎంసీల నీరు గోదావరి నదిలోకి వదిలేవారు. ఈసారి సగం కాలం ముగిసిన ప్రాజెక్టు గేట్లు ఎత్తింది లేదు . . . దిగువకు నీటిని విడించింది లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఆదివారం వరకు 80.5 టీఎంసీలకు గాను 44.266 టీఎంసీల నీటి నిలువ మాత్రమే ఉంది. 1079.70 ఘనపుటడుగుల నీటికి గాను 1090.70 అడుగుల నీరు మాత్రమే నిలిచి ఉంది. గడిచిన సంవత్సరం ఇదే రోజు 79.263 టీఎంసీల నీరు ఉండగా ప్రస్తుతం 44.266 టీఎంసీలు ఉండడం ఆందోళన కలిగిస్తుంది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2640 క్యూసెక్కుల వరద మాత్రమే వస్తుంది. ప్రాజెక్టు నుంచి 1013 క్యూసెక్కుల నీటిని కాకతీయ కాలువ ద్వారా మిషన్ భగీరథకు, ఆవిరి ద్వారా ఖర్చవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఉత్తర తెలంగాణలోని దాదాపు 8 జిల్లాల్లో 8 లక్షల ఎకరాలకు సాగునీరందించే ఎస్సారె-స్పీకి వరద లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రభుత్వం సూచనలు చేస్తుంది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు వరప్రదాయినిగా పేరు గాంచిన నిజాంసాగర్ జలాశయంలో నీరు అనుకున్నస్థాయిలో నిల్వ ఉంది. ప్రాజెక్టు సామర్థ్యం 17.802 టీఎంసీలకు గాను ఆదివారం నాటికి 12.330 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టుకు 1069 క్యూసెక్కుల వరద వస్తుంది. మరో నాలుగు టీఎంసీల నీరు వస్తే ప్రాజెక్టు పూర్తిగా నిండి నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. ఇప్పటికే నిజాంసాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన కళ్యాణీ, సింగీతం రిజర్వాయర్లు నిండిపోవడంతో నీటిని ప్రాజెక్టులోకి వదులుతున్నారు. పోచారం కూడా నిండడంతో అవి మంజిరాలోకి కలిసి నిజాంసాగర్ కు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఆదివారం కౌలాస్ నాలా ప్రాజెక్టుకు భారీ ఎత్తున వరద వచ్చి చేరింది. దానితో అధికారులు అప్రమత్తమయ్యారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట ఌక్ష్మీకాంత్ రావు ప్రాజెక్టుకు చేరుకుని వరద ప్రవాహాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాజెక్టు పూర్తిగా నిండితే నీటిని దిగువకు విడుదల చేయాలని సూచించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండితే వర్షాకాలంతో పాటు యాసంగి పంటలకు ఉమ్మడి జిల్లాలో ఢోకా ఉండదు. సాగునీరుతో పాటు తాగునీరుకు కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రాజెక్టుకు మంజిరా నుంచి వరద వస్తుండడంతో ఎప్పుడైనా ప్రాజెక్టు నిండుతుందని అధికారులు చెబుతున్నారు.

## సిర్నాపల్లి వాటర్ ఫాల్స్‌కు పోటెత్తిన జనం

పర్యటక ప్రాంతంగా గుర్తిస్తామని పేర్కొన్న ప్రభుత్వం అటువైపు కన్నెత్తి చూడకపోవడం సిర్నాపల్లి గ్రామానికి అవమానంగా భావిస్తామన్నారు. సందర్శకుల కోసం గ్రామ అభివృద్ధి కమిటీ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి కనీస అవసరాలను తీర్చడానికి కృషి చేస్తామన్నారు. ఆదివారం కావడంతో చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి సంతోషకులు పెద్ద మొత్తంలో రావడంతో చెన్నా పెల్లి గ్రామం తో పాటు వాటర్ ఫాల్స్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని సిర్నాపల్లి వాటర్ ఫాల్స్ వద్ద పర్యటక ప్రాంతంగా ప్రకటించాలని సర్పంచ్ అనిత



సాయి కృష్ణ, ఉప సర్పంచ్ సుదర్శన్, మాజీ ఎంపీటీసీ కచ్చకాయల శ్రీనివాస్ అశ్విని,



మాజీ ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, ఎల్ఐసి గంగాధర్ తదితరులు డిమాండ్ చేశారుఝ

## 44వ జాతీయ రహదారిపై కంటైనర్ బోల్తా

భారీ వర్షం నేపథ్యంలో కంటైనర్ బోల్తా పడిందని దీంతో ట్రాఫిక్ సమస్య నెలకొందని ఎస్సై సుమలత వెల్లడించారు, విషయం తెలుసుకొని టోల్ ప్లాజా సిబ్బందిని కంటైనర్ కు సహాయంగా సెక్యూరిటీ గార్డ్స్ ను పెట్టామన్నారు, కంటైనర్ లో ఉన్నటువంటి సంత్ర (మోసంబి) ఇతరులు దొంగలించకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు, ఏది ఏమైనా సుమారు మూడు గంటలు ట్రాఫిక్ స్తంభించుకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుమలత వివరించారుఝ









### నేటి నుంచి ఆటోల

## రాష్ట్ర వ్యాప్త బంద్




నిజామాబాద్, బతుకమ్మ :ఆటో మోటారు రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రేపటినుండి జరుప తలపెట్టిన ఆటో, వ్యాన్, స్కూల్ బస్ డ్రైవర్ల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ఝఖజ× జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు డి.గంగాధర్ లు తెలియజేశారు. ఆటో మోటారు డ్రైవర్ల జేఏసీతో రాష్ట్ర ప్రభుత్వము రవాణా రంగా అధికారులు చర్చలు జరిపి అన్ని డిమాండ్లపై సానుకూలంగా స్పందించారన్నారు.

ఆటో డ్రైవర్ల విజయమన్నారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు మిగతా డిమాండ్లను వీలైనంత త్వరగా అమలు చేస్తామని, సెప్టెంబర్ మొదటి వారంలో మరోసారి చర్చ జరుపుదామని ప్రభుత్వం అధికారులు తెలియజేశారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సమ్మెను విరమిస్తున్నట్లు తెలియజేశారు. ఆటో డ్రైవర్ల జేఏసీ న్యాయమైన డిమాండ్లను స్పష్టమైన ప్రణాళికతో కార్యాచరణకు పూనుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నిరుద్యోగులకు కానిస్టేబుల్ సబ్ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకై ఉచిత శిక్షణకు స్క్రీనింగ్ టెస్ట్

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్, సబ్-ఇన్‌స్పెక్టర్ పోస్టుల నియామక పరీక్షలకు సిద్ధం కావడానికి ఉచిత పోలీస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న ప్రతిభావంతులైన నిరుద్యోగ యువతకు ఈ కార్యక్రమం ద్వారా నాణ్యమైన శిక్షణ, అవసరమైన మార్గదర్శకత్వం అందించడమే పోలీస్ కమిషనరేట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆదివారం స్క్రీనింగ్ టెస్ట్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మూడు డివిజన్లలోని నిజామాబాద్ డివిజన్‌కు మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయ రూరల్



ఇంజినీరింగ్ కాలేజీలో, ఆర్మూర్ డివిజన్‌కు క్షత్రియ ఇంజినీరింగ్ కాలేజీలో, బోధన్ డివిజన్‌కు జూనియర్ ఇంటర్ డిగ్రీ కాలేజీలో స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష ప్రశాంతంగా క్రమబద్ధంగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. పరీక్షా ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి,వారికి పోలీస్ కానిస్టేబుల్ మరియు సబ్-ఇన్‌స్పెక్టర్ నియామక పరీక్షలకు అవసరమైన రాత పరీక్ష, ఫిజికల్ ఈవెంట్స్ తదితర అంశాల్లో సమగ్ర శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ చేపట్టిన ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని,క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించాలని సీపీ ఆకాంక్షించారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణలో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్,?సీటీసీ,



ట్రాఫిక్, సీసీఎస్, ఏఆర్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ విభాగాలకు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, ఎస్. హెచ్.ఓ లు, ఎస్ఐలు, ఐటీ కోర్ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పరీక్ష నిర్వహణలో భాగస్వాములయ్యారు.

# 22ఏ భూముల అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమా?

## కాంగ్రెస్ నాయకులకు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి సవాల్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : 22ఏ భూముల అంశంపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని?ఈ అంశంపై పూర్తి అవగాహన, విషయ పరిజ్ఞానం ఉన్న కాంగ్రెస్ నాయకులు ఎవరైనా చర్చకు రావచ్చని తాను అన్ని విషయాలను ఆధారాలతో సహా వివరించడానికి సిద్ధంగా ఉన్నానని ఇందూరు జిల్లాలో ఎక్కడికి రమ్మన్నా అక్కడికి వస్తానని దినేష్ పటేల్ కులాచారి అన్నారు. ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు ఈ అంశంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ చర్చకు రాకపోతే 22ఏ?భూముల సమస్యపై రాష్ట్ర పార్టీ సూచన మేరకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు 22ఏ?భూముల వల్ల జరుగుతున్న నష్టాన్ని, వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు మెమోరాండం ఇవ్వడానికి వచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తల పట్ల పోలీసులు నిన్న వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రతి రాజకీయ పార్టీకి ఉన్న హక్కు అని, అలాంటి సమయంలో పోలీసుల ప్రవర్తన సముచితం కాదని దినేష్ పటేల్ కులాచారి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు గుండాల్లా వ్యవహరించడం మానుకోవాలని, వీడియోలు విడుదల చేసి తప్పుపట్టడం కాకుండా ప్రజల సమస్యలపై బహిరంగ చర్చకు రావాలని ఆయన సూచించారు. 22ఏ భూముల విషయంలో పేదలకు జరుగుతున్న నష్టాన్ని ప్రజల ముందుకు తీసుకురావడమే బీజేపీ లక్ష్యమని, ఈ అంశంపై ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని బీజేపీ జిల్లా




అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దాంపల్లి జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ, కార్పొరేటర్లు యాదల నరేష్, బెల్లల్ శశాంక్, జగదీష్ కులకర్ణి, మోర్చా అధ్యక్షులు ఓం సింగ్, మహిళా మోర్చా అధ్యక్షులు మారెడ్డి వనిత, యువ మోర్చా అధ్యక్షులు వంశీ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణ, బీజేపీ నాయకులు సత్యపాల్, నాయిడి రాజన్న, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, జగన్ రెడ్డి, ఆనంద్, రాకేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు పదవుల్లో ప్రాధాన్యత

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పదవుల్లో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆదివారం నగరంలోని లక్ష్మీకళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ క్రింది స్థాయిలో పనిచేస్తున్న కార్యకర్తలకు కూడా పదవులు ఇవ్వాలని డిమాండ్ వస్తోందని, పదవుల భర్తీలో అన్ని



వర్గాలకు సమతుల్యత పాటిస్తామని చెప్పారు. 70 శాతం పదవులను పాత కార్యకర్తలకే ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ ఇన్‌చార్జితో కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏఐసీసీ స్థాయిలో అనుసరిస్తున్న విధానం కూడా ఇదే ఫార్మాట్‌లో ఉందన్నారు. గత ఐదేళ్లుగా పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డ వారికి పదవుల్లో అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్‌తో పాటు పార్టీని అంటిపెట్టుకుని పనిచేస్తున్న కార్యకర్తలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అన్ని కమిటీలను భర్తీ చేస్తామని, ఇందులో 20 శాతం కొత్త వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీలకు సంబంధించి అప్రూవల్ ఇవ్వాలని మంత్రి సీతక్క సూచించినట్లు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అధికారం కార్యకర్తల కృషి వల్లే వచ్చిందని, కార్యకర్తల కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరచిపోదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పీసీసీ అధ్యక్షుడిగా తన 35 ఏళ్ల ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల కల సాకారం అయిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 100?సీట్లతో తిరిగి అధికారంలోకి వస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్లు, రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, సునీల్ కుమార్ రెడ్డి, విపుల్ గౌడ్, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం

### టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ సిటి, బతుకమ్మ : జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తపనతో ముందుకు వెళ్తున్నామని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు.జిల్లా అభివృద్ధి గతంలో కాంగ్రెస్ హయంలో జరిగిందని, వైఎస్సార్?హయంలో తెలంగాణ యూనివర్సిటీ, కిరణ్ కుమార్ రెడ్డి హయంలో మెడికల్ కాలేజీ తెచ్చుకున్నామని గుర్తు చేశారు. కొత్త గా అధికారంలోకి వచ్చాక ఇంజనీ రింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల తీసుకొచ్చా మని, ప్రస్తుతం క్లాసులు స్టార్ట్ అయ్యాయని అన్నారు. లింబాద్రి గుట్టపై గెస్ట్ హౌస్ నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అత్యధికం ఇంది రమ్మ ఇళ్లు జిల్లాలో ఇచ్చామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో జరుగుతుందన్నారు. హైదరాబాద్ మాదిరి నిజామాబాద్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ టవర్స్ చేపడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై నాయకులు, కార్య కర్తలు దృష్టి సారించాలన్నారు. సహకార సం ఘాల్లో కష్టపడ్డ వారికి పదవుల ఇస్తామని,?ఓ వైపు సంక్షేమం,



మరోవైపు అభివృద్ధి, పార్టీ బలోపేతం చేస్తున్నామన్నారు. మాస్టర్ ప్లాన్ పై సీఎం తో చర్చిస్తున్నామన్నారు. బీజేపీ నేతల మొఖానికి స్మార్ట్ సిటీ చేయలేని పరిస్థితి ఉందని,సంస్కార హీ నంగా మాట్లాడుతున్నారని అన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృధి ధ్యేయంగా ముందుకు వెళు_న్నామన్నారు. ఆర్మూర్ లో పామాయిల్ ఇండస్ట్రీ రాబోతుందని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ తదితరులున్నారు.

## ప్రేమలతకు ఉత్తమ అంగన్ వాడి టీచర్‌గా ప్రశంస పత్రం



ఏర్గట్ల, బతుకమ్మ : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఆదివారం జి.ఆర్.మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏర్గట్ల మండలం తొర్తి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ ప్రేమలతకు ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ప్రశంసా పత్రం అందజేశారు.అంగన్‌వాడీ కేంద్రంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ, చిన్నారులకు,గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించినందుకు గుర్తింపుగా ఈ అవార్డును అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమలతను జిల్లా అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు. అంగన్వాడి టీచర్ ప్రేమలత మాట్లాడుతూతన కృషిని గుర్తించి ప్రభుత్వం ప్రశంసా పత్రం అందించడం సంతోషంగా ఉందని భవిష్యత్తులోనూ మరింత బాధ్యతతో సేవలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, పాలొన్నరు.

## ప్రమాదావశత్తు కాలువలోపడ్డ గేదె ..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ నుండి కోటగిరికి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి వద్ద కాలువలో రుద్రూర్ గ్రామానికి చెందిన రైతు ఎముల అశోక్ గేదె ఆదివారం ప్రమాదవశత్తు కాలువలో పడింది. సమాచారం తెలుసుకున్న రైతు అశోక్ అక్కడికి చేరుకుని స్థానికుల సహాయంతో గేదెను బయటకు తీశారు. గేదెకు తీవ్ర గాయాలు కావడంతో రైతు అశోక్ బోరున విలపించారు. పాడి పశువులతోనే జీవనాధారం కొనసాగిస్తున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు.



## బాసర జోన్ ఎక్సైజ్ కానిస్టేబుళ్ల సంఘం చైర్మన్‌గా కైలాష్ పవార్



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : బాసర జోన్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ,కానిస్టేబుల్ ఎన్నిక ఆదివారం సుభాష్ నగర్ లో గల ఆల్ పెన్షనర్స్ సీనియర్ సిటిజన్స్ భవన్ లో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా చంద్రమోహన్, కైలాస్ పవర్ పోటీపడగా 36 ఓట్లలో ఇరువురికి సరిసమానంగా 18-18 రాగా ఎలక్షన్ అధికారులు డ్రా పద్ధతి నిర్వహించగా కైలాస్ పవార్ కి చైర్మన్ పదవి ఖరారైంది. వైస్ చైర్మన్ పదవి కి లింబాద్రీ ఏకగ్రీవం, కోశాధికారి పదవికి చల్ల బాబు, ధనరాజ్ పోటీపడగా 36 ఓట్లలో చల్ల బాబు కు 24,?ధనరాజ్ కు 12 రాగా చల్ల బాబు కోశాధికారిగా గెలిచారు.ఎన్నికలలో ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్ అసోసియేషన్ ల అధ్యక్ష కార్యదర్శుకు, కార్యవర్గం ఓట్లు వేశారు. ఎలక్షన్ అధికారి విలాస్, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారి బాలకిషన్, కోపరేటివ్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్ కలీం, సిబ్బంది తాజుల్ ఇస్లాం,రాజు తదితరులున్నారు.

## గౌరారం సౌత్‌లో చెట్ల నరికిన వ్యక్తికి జరిమానా విధింపు

ఇందల్వాయి, బతుకమ్మ : ఇందల్వాయి ఫారెస్టు రేంజ్ ఆఫీస్ పరిధిలోని గౌరారం సౌత్ పరిధిలోని కంపార్ట్ మెంట్ 429 శివారు ప్రాంతం డొంకల్ కు చెందిన నరేందర్ అనే వ్యక్తి రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో సుమారు 7 చెట్లను, వంట చెరుకు నరికివేసినట్లు గుర్తించినట్లు ఎఫ్ఆర్ వో రవి మోహన్ బట్ తెలిపారు. ఆదివారం ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బట్ ఆదేశాల మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మానస స్థానికంగా పరిశీలన చేసి ఈ మేరకు నివేదిక సమర్పించడంతో చెట్లు నరికి వేసిన వ్యక్తి నరేందర్ కు రూ.11,200 జరిమానా విధించారు. మండల ప్రజలు అక్రమంగా చెట్లను నరికివేయడం, చెట్లకు నష్టం కలిగించడం లేదా వన్యప్రాణులకు హాని కలిగించే చర్యలకు పాల్పడినట్లయితే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడునని ఎఫ్ఆర్ వో తెలిపారు. ప్రజలందరూ అటవీ సంపద వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని కోరారు.

## సేవా కార్యక్రమాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీమ గంగారం



బిచ్కుంద, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం గోపాన్ పల్లి గ్రామానికి చెందిన సీమ గంగారం సామాజిక సేవలో రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ యువతలో సేవా భావాన్ని, సాంస్కృతిక స్ఫూర్తిని నింపుతున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారు. దళిత సంఘాలకు మార్గదర్శకులుగా ఉంటూ వారి హక్కుల సాధనకు, సంక్షేమానికి అండగా నిలుస్తున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని అందించి, అంబేద్కర్ బాటలో నడుస్తూ అన్ని కులాల వారు అర్థం చేసుకునేలా రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరుకునే వ్యక్తిగా ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలో జరిగే ప్రతి స్వచ్ఛంద సామాజిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న సీమ గంగారం సేవలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.

## నందిపేట్ లో వెర్టికల్ సోక్ పిట్ పనులను ప్రారంభించిన సర్పంచ్



నందిపేట్, బతుకమ్మ : నందిపేట్ గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా రాజ్‌నగర్ (ధుబ్బా) ఎస్సీ హాస్టల్ వద్ద ఏర్పాటు చేస్తున్న వెర్టికల్ సోక్ పిట్ పనులకు నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. వెర్టికల్ సోక్ పిట్ ద్వారా వర్షపు నీటిని భూమి లోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల (గ్రౌండ్ వాటర్) పెరుగుదలకు దోహదపడుతుందన్నారు. భవిష్యత్‌లో నీటి సంరక్షణకు ఇది ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్ చందర్, వార్డు సభ్యులు కాంతం చిన్నయ్య, చింత శ్రీనివాస్, నాయకులు భాస్కర్, గంగన్న తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి,నీటి సంరక్షణే మన లక్ష్యమని అన్నారు.

## ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమం

### ప్రజలు తమ అర్జీలను మండల స్థాయిలో కూడా అందజేయవచ్చు

### జిల్లా స్థాయి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రజల సమస్యలను వారి చెంతకే వెళ్లి పరిష్కరించాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి సోమవారం మండల స్థాయిలోనూ మండల ప్రజా పరిషత్ (ఎంపీడీఓ) కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కూడా ప్రతీ సోమవారం యధావిధిగా కొనసాగుతుందని అన్నారు. అయితే, ప్రజల సౌలభ్యం కోసం వారు వ్యయ ప్రయాసలకు గురి కాకూడదనే ఉద్దేశ్యంతో ఇకపై మండల స్థాయిలోనూ ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఆయా మండలాలు చెందిన ప్రజలు తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకుదూరభారం నుండి జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, మండల అధికారులకు అర్జీలు అందించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని, ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# జలకలను సంతరించుకున్న ఇందల్వాయి పెద్ద చెరువు

### ఆదివారం ఉదయం అలుగు పారుతుంది

### దీంతో ఏడు గ్రామాలకు లబ్ధి

ఇందల్వాయి ఆగస్టు 23 బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి పెద్ద చెరువు ఆదివారం ఉదయం శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి అలుగు పారుతుంది, ఎట్టకేలకు ఇందల్వాయి చెరువు నిండి అలుగు పై నుంచి నీరు పొంగి పొల్లడంతో సుమారు 7 గ్రామాల ప్రజలు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు, ఇందల్వాయి చెరువు అలుగు పారడంతో ఇందల్వాయి చెరువు నుండి ఆయకట్టు రైతులు లబ్ధి పొందుతున్నారు, ఇందల్వాయి మండలంలోని తిర్మాన్ పల్లి, గన్నారం, చంద్రన్ పల్లి, రాంపూర్, మల్లాపూర్, లోలం గ్రామాలకు సాగు నీరు అందుతుంది, దీంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది, వర్షాకాలం పంట తో పాటు ఇసంగి పంటలకు సైతం సాగు నీటి కోసం కొదువ లేకుండా పోతుందని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు



రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఎప్పుడైనా వినాయక చవితి కి ముందు చెరువు నిండడం ఆనవాయితీ కాగా ఈ ఏడు వినాయక చవితికి ముందు చెరువులు ఉండడం పై రైతులు



ఇందల్వాయి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, రెండు పంటలకు సాగునీటి కొరత లేకుండా వరుణ దేవుడు కరుణించాడని పలువురు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు

# రూపా రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

నల్గొండ, బతుకమ్మ:నల్లగొండ జిల్లాలో విద్యార్థుల చేతిలో దారుణంగా హత్యకు గురైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రూపా రెడ్డి నివాసానికి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి తన గాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజానికి మార్గదర్శనం చేయాల్సిన విద్యార్థులే విద్యాబుద్ధులు నేర్పించే గురువుపై దాడికి ఒడిగట్టడం అత్యంత దిగ్భ్రాంతికరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘోరమైన చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. చిన్న వయసులోనే పిల్లలు చెడు మార్గంలోకి వెళ్లడానికి సోషల్ మీడియా ప్రభావం కూడా ఒక కారణమని పేర్కొంటూ, సోషల్ మీడియా సంస్థలు కఠినమైన వయస్సు పరిమితులు (ూస్త్రీవ =వర్‌తీఱఅషీఱశీఅం) విధించాలని, చెడు



లేదా హింసాత్మక కంటెంట్ (దీుఃఱ జశీ‌త్‌వ‌త్) ప్రచారం కాకుండా అడ్డుకోవాలని సూచించారు. అంతేకాకుండా, బాధిత కుటుంబ సభ్యులపై కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు అసత్య ప్రచారాలు చేస్తూ, తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో



వ్యూస్ కోసం ప్రయత్నించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిపై తెలంగాణ పోలీస్ వ్యవస్థ, డిజిటల్ మీడియా వింగ్ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల ఐక్యత, సంక్షేమ సామాజిక సేవకు ప్రత్యేక ప్రాధాన్యం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రెవెన్యూ కాంక్లేవ్--2026 సమావేశంలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల సంక్షేమం, సంఘాల మధ్య ఐక్యత, వృత్తిపరమైన అభివృద్ధి సామాజిక సేవ అంశాలపై ప్రధానంగా చర్చించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. లచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. కాంక్లేవ్‌లో భాగంగా బాల్కొండలోని బీసీ సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు గిఫ్ట్ ప్యాక్‌లు, అవసరమైన నిత్యావసర సామగ్రి అందజేయడంతో పాటు వాటర్ ప్యూరిఫయర్ ను పంపిణీ చేశారు. ఎల్ ఆర్ ఈ ఎస్ ఎస్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సమాజ సేవ పట్ల రెవెన్యూ ఉద్యోగుల నిబద్ధతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఆర్.ఎస్.ఏ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి, టి.జి.టి.ఏ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పి. రాధ, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ రావు, టి.జి.ఆర్.ఎస్.ఏ ప్రధాన కార్యదర్శి వి. బిక్షం, టి.జి.ఆర్.ఎస్.ఏ కోశాధికారి మల్లేష్, టి.జి.టి.ఏ జిల్లా అధ్యక్షులు ఎ. శేఖర్, టి.జి.ఆర్.ఎస్.ఏ జిల్లా అధ్యక్షులు బి. దేవి సింగ్, జీపీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కిషన్ గౌడ్, తహశీల్దార్ల సంఘం నాయకులు సూర్యారావు ముజీబ్, కామారెడ్డి టీజీ ఆర్ ఎస్ ఏ అధ్యక్షులు సంగమేశ్వర, జీ పీ ఓ ఎస్ , సంఘం అధ్యక్షులు చిరంజీవి నాయకులు వేణు,మోహన్, బాలకృష్ణ, శశి, శశాంక్, సాయి కిరణ్ గౌడ్, సూర్య రావు, గంగాధర్, ప్రవీణ్, శ్రవణ్, యశ్వంత్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అర్జున్ అలాగే జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు చిరంజీవి, పృథ్వీ పాటు మల్లేశ్వరి, సుజాత, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, మహేష్, సంగమేశ్వర్, చెన్నారెడ్డి, లక్ష్మణ్, ప్రశాంత్, దీప, అశోక్ తదితర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సమావేశంలో భవిష్యత్ ఉమ్మడి కార్యాచరణ, ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి



సమన్వయంతో ముందుకు సాగడం, ప్రజలకు మరింత పారదర్శకమైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. అన్ని రెవెన్యూ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యోగుల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములను చేయడమే రెవెన్యూ కాంక్లేవ్--2026 ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టి.జి.టి.ఏ జిల్లా అధ్యక్షులు ఎ. శేఖర్ అధ్యక్షత వహించారు.ఖ

# టీఆర్ఎస్ విదేశాల విభాగాల అధ్యక్షుల నియామకం

### 14 దేశాలకు పార్టీ అధ్యక్షులను నియమించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, బతుకమ్మ : విదేశాల్లో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ బలోపేతం కోసం 14 దేశాల్లో పార్టీ అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. 14 దేశాలతో పాటు పార్టీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడిని నియమించారు. ఆయా దేశాల్లో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. వారి నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. వివిధ దేశాలకు నియమించిన అధ్యక్షుల వివరాలు ఆస్ట్రేలియా కిషోర్ కత్తి, యూకే సుమన్ రావు బాల్మూరి, కెనడా వెంకట్రామణ్ మెట్ పల్లి, ఇటలీ తానింకి కిషోర్ యాదవ్, మాల్టా పింటూ ఘోష్, పోర్చుగల్ ప్రకాష్ పొన్నకంటి, యూఏఈ శేఖర్ గౌడ్ ఆరె, కువైట్ మార్క ప్రమోద్ గౌడ్, జింబాబ్వే బెమ్మడి మహేందర్ రెడ్డి, ఖతార్ శేఖర్ చిలువూరి, ఫిన్లాండ్ సందీప్ రెడ్డి ఇరెడ్డి, నార్వే ప్రసాద్ రావు బిక్కినేని, సౌదీ అరేబియా మొజ్జం అలీ ఇఫ్తేకర్, ఐర్లాండ్ జయంత్ రెడ్డి మెట్టు,టీఆర్ఎస్ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా సుల్గే శ్రీనివాస్ ను నియమించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలను ఏకం చేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని కవిత సూచించారు.